# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి.నారాయణ | సంపుటి 1: సంచిక 10 | జూన్ 2014 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం


## నవ్యాంధ్ర నిర్మాణంలో

# డా॥ నారాయణ



వజ్రసంకల్పముంటే ఒక మహా సామ్రాజ్యాన్నే సృష్టించవచ్చు. దూరదృష్టి ఉంటే సమాజ సంక్షేమాన్ని కాంక్షించవచ్చు. మంచి మనసుంటే పేదలెందరికో సహాయపడవచ్చు. ప్రతిభా సంపత్తులుంటే స్వకార్యమే కాదు.. స్వామి కార్యమూ నెరవేర్చవచ్చు. ఇవన్నీ కలసి 'నారాయణ' గ్రూపు సంస్థల అధినేత డాక్టర్ పొంగూరు నారాయణలో చూడవచ్చు. అవును. ఇది కదా జీవితమనవచ్చు. ఇదంతా చేయాలంటే కేవలం కష్టపడితేనే సరిపోదు. భారతరత్న అబ్దుల్ కలాం అన్నట్లు స్వప్నాలు కనండి. వాటిని సాకారం చేసుకోండని ఇచ్చిన పిలుపునకు సరైన నిర్వచనం డాక్టరు నారాయణ. అబ్దుల్ కలాం పిలుపునివ్వకముందే ఆయన దీన్ని చేసి చూపారు. సమాజానికి స్ఫూర్తినిచ్చే ఉదాహరణగా నిలిచారు. తాను పుట్టిన నెల్లూరుజిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయకనే ప్రజా సంక్షేమాన్ని కాంక్షించిన డాక్టరు నారాయణను కోరకనే మంత్రిపదవి వరించింది. ప్రజాప్రతినిధి అనే పదానికి మంచి ఉదాహరణగా నిలిచింది. అందుకే జూన్ 15 డాక్టరు నారాయణ జన్మదినాన్ని వేలాదిమంది ఆయన సంస్థల సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఉపాధినిచ్చే జీవితాలకు ఆలంబనగా నిలిచిన ఆయన ఘనతను ప్రతిచోటా కొనియాడారు.

### మున్సిపల్, పట్టణాభివృద్ధి మంత్రిగా ప్రమాణం

### గ్రూపు సంస్థల సిబ్బంది హర్షం

### ఘనంగా జరిగిన జన్మదినోత్సవం

**వ్యక్తిగతం**

స్వగ్రామం : తోటపల్లి గూడూరు

తల్లిదండ్రులు : పొంగూరు సుబ్బరామయ్య, సుబ్బమ్మ

భార్య : పొంగూరు రమాదేవి

పిల్లలు : కుమార్తె సింధు, కుమారుడు నిషిత్ నారాయణ. సింధు డాక్టరు. నిషిత్ నారాయణ విదేశాల్లో ఎంబీఏ చదువుతున్నారు. చార్టెర్డు అకౌంటెంటు పునీత్‌తో డా॥ సింధుకు వివాహమైంది. పునీత్ ప్రస్తుతం నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

-వివరాలు 3లో..

నారాయణ కార్డియాలజీలో డా॥ అశుతోష్‌కుమార్ -2లో..

మోకాలి ఎముక మార్పిడి శస్త్రచికిత్స

-వివరాలు 4లో..

డయాబెటిక్ రెటినోపతి ఎలా వస్తుంది? -5లో..

మనం తీసుకునే ఆహారంలో ఆరోగ్యమెంత? -6లో..

# మోకాలి ఎముక మార్పిడి శస్త్రచికిత్స



శస్త్రచికిత్సకు ముందు

శస్త్రచికిత్స తర్వాత


డా॥ ఎంటి కృష్ణమూర్తి
ఆర్థోవిభాగాధిపతి


డా॥ పిఎస్‌వి శ్రీనివాసులు
అసిస్టెంట్ ప్రొఫెసర్

నెల్లూరు జిల్లా, మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లికి చెందిన కంభం వెంకట సుబ్బారెడ్డి అనే [illegible] ఏళ్ల వ్యక్తి తీవ్రమైన మోకాలు నొప్పి తో బాధపడుతూ నారాయణ ఆసుపత్రి వచ్చారు.

ఆసుపత్రిలోని కీళ్లు, ఎముకల విభాగంలోని జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణులు డా॥ కృష్ణమూర్తి, డా॥ పి.యస్.వి శ్రీనివాసులు ను కలిశారు. వారు పేషంటుకు ఉద్యోగశ్రీ పథకం కింద అవసరమైన ఎక్సరే పరీక్షలు నిర్వహించారు. మోకాలు [illegible] అరిగిపోయిందని నిర్ధారించారు. ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. [illegible] మరుసటి రోజే లేచి నడిచే విధంగా చేశారు. ఉద్యోగశ్రీ పథకం కింద ఉచితంగా పరీక్షలు ఆపరేషన్ చేశారు. తీవ్రమైన మోకాలి నొప్పి నయం చేసినందుకు వెంకటసుబ్బారెడ్డి ఎంతో ఆనందించారు. ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ల బృందానికి, ఎంతో అభిమానంతో సేవలందించిన నర్సింగ్ సిబ్బందికి, నారాయణ ఆసుపత్రి




యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మోకాలి ఎముక మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ల బృందానికి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ వీరప్రసాద్, ఆసుపత్రి ఎ.జి.యం భాస్కర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## శస్త్ర విజయాలు

# శస్త్రచికిత్సతో జీవితాన్ని ప్రసాదించారు




డా॥ రూప్‌కుమార్
జనరల్ సర్జన్


డా॥ ఆర్.నారాయణ
జనరల్ సర్జన్

ఆసుపత్రి లోని జనరల్ సర్జరీ విభాగంలో నారాయణ ఆరోగ్యమస్తు పథకం కింద చేరింది. డా॥ రూప్‌కుమార్, డా॥ ఆర్. నారాయణలు ఆమెకు అవసరమైన అన్ని పరీక్షలను నిర్వహించారు. తర్వాత ఆపరేషన్ చేసి ఆమె సమస్యను పూర్తిగా నయం చేశారు. ఉచితంగా పరీక్షలు, ఆపరేషన్ చేసి మందులు కూడా ఉచితంగా ఇవ్వడంతోపాటు



## ధూమపానం వల్ల ముసలితన

సుమారు పదేళ్లు రోజూ ధూమపానం చేసిన వారిని వార్ధక్య ల
చాలా వేగంగా తరుముకొస్తాయి. ధూమపానం వల్ల అందాల
ఆక్సిజన్ అందకపోవడంతో చర్మం పొడిబారి నిర్జీవంగా మారు
ముఖం మీద, కళ్ల కింద, నోటి చుట్టూ ముడతలు వస్తాయి. అం
శుభవార్త ఏమిటంటే... ఈ దశకు చేరిన తర్వాతనైనా ధూమప
మానేస్తే ఏడాదిలోపు చర్మం తిరిగి ఆరోగ్యవంతమవుతుంది.

ధూమపానం వల్ల ఎదురయ్యే మరో అనర్థం ఏమిట
ధూమపానం వల్ల పిల్లలు పుట్టే అవకాశాలను కూడా ప
చేస్తుంది. ధూమపానం వల్ల రక్తనాళాలు దెబ్బతింటాయి. దేహ
అన్ని అంగాలకు రక్త సరఫరా సరిగా అందదు. ము
పురుషాంగం మీద ఈ దుష్ప్రభావం మరీ ఎక్కువ. దాంతో
నపుంసకత్వానికి దారి తీస్తుంది. ధూమపానం చేసే వారిలో వీర్య
సంఖ్య తక్కువగా ఉంటున్నట్లు పరిశోధనలు తెలియజేస్తున్నాయి.



## ఉప్పు... తగ్గిస్తేనే మంచి

యుక్త వయసులో ఆహార నియమాలేంటని చాలా
ప్రశ్నిస్తుంటారు. కానీ చిన్నప్పటి జీవనశైలి, ఆహార అ
పెద్దయ్యాక గణనీయమైన ప్రభావం చూపుతాయి. ఈ విష
ఉప్పు మినహాయింపు కాదని తాజా అధ్యయనం పేర్కొం
ఉప్పు ఎక్కువగా గల ఆహారాన్ని తినే యుక్తవయసు పి
ముఖ్యంగా అధిక బరువు, ఊబకాయుల్లో కణాల వయసు
తగ్గుతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. మన క్రోమోజోముల
టెలోమేర్స్ అనే రక్షణ తొడుగులు ఉంటాయి. కణాలు
చెందిన ప్రతిసారీ వీటి పొడవు తగ్గుతుంది. ఇవి చాలా
అయిపోయినప్పుడు కణ విభజన ఆగిపోతుంది. వయసుతో
వచ్చే గుండెజబ్బు, క్యాన్సర్, మధుమేహం వంటి పలు సమ
ఈ కణ వయసుతో సంబంధం ఉండటం గమనార్హం. శ


డా॥ పి. శ్రీనివాసుల రెడ్డి, ఎం.డి
ప్రధాన ఆచార్యులు
మైక్రోబయాలజీ, సాంక్రమిక వ్యాధుల విభాగం

# మన ఆహారంలో ఆరోగ్యమెంత?

ఉదయం లేచినప్పటి నుండి మనం ఏ పని చేయాలన్నా, ఆసుపత్రి పాలైన రోగి నిండైన ఆరోగ్యంతో బయటకు రావాలన్నా, పోషక విలువలున్న ఆహారం తీసుకోవలసి ఉంటుంది. మామూలుగా మనం ఆహారపదార్ధాలు, పండ్లు, ఎంత రుచిగా ఉన్నాయో అని చూస్తుంటాము కాని అవి ఎంత వరకు ఆరోగ్యకరం అనే విషయాన్ని గమనించడం లేదు. మనం తినే ఆహారం మన చుట్టూ ఉండే సూక్ష్మజీవుల వలన కలుషితమై ఎన్నో రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది ముఖ్యంగా ఆసుపత్రిలో చేరిన రోగులకు అమెరికాలో అధికారిక లెక్కల ప్రకారం సంవత్సరానికి సుమారు 76,000 మంది కలుషిత ఆహారం వలన వచ్చే సాంక్రమిక వ్యాధుల వలన అనారోగ్యం పాలవుతున్నారు అందులో 5,000 మంది మరణిస్తున్నారు.



కలుషిత ఆహారం వలన సంభవించే వ్యాధుల వలన ముఖ్యంగా జీర్ణకోశం, ప్రేగులు, కాలేయ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అపరిశుభ్రంగా తయారు చేయబడిన ఆహారం, పండ్లు, కూరగాయులు, ఫ్రూట్‌సలాడ్స్, ఫలరసాలు, బిర్యాని, ఉడకబెట్టిన బంగాళాదుంపలు, చికెన్ కబాబ్స్, ఊరగాయులు, బేకరీ ఐటమ్స్, మొలకెత్తిన గింజలు తీసుకోవడం వలన అనేక సాంక్రమిక వ్యాధులు వచ్చే అవకాశం వుంది. విషాహారం కలుషితాహారం, భుజించటం వలన వచ్చే వ్యాధులకు హోటల్స్, వివాహాది శుభకార్యాలకు ముడిపెట్టడం సరికాదు ఎందుకంటే అలాంటి వ్యాధులలో 40 శాతం మన ఇంటిలో తయారు చేయబడిన ఆహారం వలన 30 శాతం వివాహాది శుభకార్యాలలో భుజించటం వలన, 12 శాతం వ్యాపార సంబంధమైన ఆహారం తీసుకోవటం వలన 8 శాతం గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయబడిన ఆహారం వలన సంభవిస్తున్నాయి. విద్యుత్ అంతరాయం వలన మన ఫ్రిజ్‌లు ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించలేవు అలాంటి పరిస్థితులలో నిల్వ ఉంచబడిన ఆహారం శ్రేయస్కరం కాదు. ముఖ్యంగా మాంసము, గుడ్లు, చేపల వంటకాలు తయారు చేసిన పిదప 2 గం॥ పైన బయటే ఉంచితే అవి ఇ.కొలి (E.coli), స్టాఫ్‌లోకొక్కస్ ఆరియూస్ (Staph. aureus), సాల్‌మొనెల్లా (Salmonella), క్లాస్ట్రిడియమ్ (Clostridium) లాంటి సూక్ష్మజీవుల వలన కలుషితమై అపాయకరమైన జీర్ణకోశ సంబంధవ్యాధులు కలుగజేస్తాయి. రెండు గంటల లోపల తినడానికి వీలుకాకపోతే 2-40°c (Fridge) లో భద్రపరచాలి. బిర్యాని, ఫ్రైడ్‌రైస్‌లు వంటి వాటిని గది ఉష్ణోగ్రతలో ఎక్కువ కాలం ఉంచితే అది భయంకరమైన జీర్ణకోశ మరియు నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పచ్చికూరగాయలు, ఆకుకూరలు, పచ్చిగుడ్లు, పచ్చిపాలు అతి బలవర్థకమైన పదార్థాలు అని చాలామంది అభిప్రాయం. అది తప్పు .ప్రతి పదార్థాన్ని నీటితో లేదా ఆవిరితో ఉడికించి మాత్రమే తినాలి. లేకపోతే క్షయ, టైఫాయిడ్, క్యూఫీవర్ లాంటి ప్రాణాంతక జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. ఫ్రిజ్‌లోని ఐస్, ఐస్‌క్రీమ్‌లు, చిల్లింగ్ ట్రేలలో నిల్వఉంచే ఛీజ్, బట్టర్ లాంటి పదార్థాలను వీలైనంత త్వరగా వాడెయ్యాలి. వారానికి ఒకసారి ఫ్రిజ్ ఆపేసి మొదట సర్ఫ్ నీటితో, ఆ పై పడగట్టిన బ్లీచింగ్ పౌడర్ నీటితో శుభ్రపరిస్తే ఫంగస్, ఇతర సూక్ష్మజీవులు దరిచేరక సాంక్రమిక వ్యాధులు రావు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే అమీబియాస్, హెలికోబాక్టర్ పైలోరి లాంటి సూక్ష్మజీవుల వలన కూడా వివిధ శరీర వ్యవస్థలకు సంబంధించిన వ్యాధులు వస్తాయి. ఆహారం తీసుకొనే ముందు, కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత సబ్బు నీటితో చేతులు శుభ్రంగా కడుక్కుంటే పై వ్యాధులు నివారించవచ్చు. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు నిల్వచేసిన ఆహారం తీసుకోవటం వలన పుట్టిన పిల్లల్లో మెదడువాపు, రక్తనాళాలకు సంబంధించిన అవకాశాలు మెండు. వీధుల్లో అమ్మేటువంటి పదార్థాల వలన ఈగలు, దుమ్ముతో కలుషితమై కలరా, రక్తవిరేచనాలు సంక్రమిస్తాయి. అలాంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం చేత విబ్రియో కలరా, షిగెల్లా (V.cholera Shigella) లాంటి సూక్ష్మజీవుల బారి నుంచి తప్పించుకోవచ్చు. విషాహారం వలన సంభవించే విరేచనాలు మే, జూన్, జూలై నెలల్లో సర్వసాధారణం.

ముఖ్యంగా పిల్లల్లో అవి మామూలు విరేచనాలు, జిగట విరేచనాలు, నీళ్ళవిరేచనాలుగా ఉండవచ్చు. కడుపునొప్పి, వాంతులు, జ్వరం, వికారం లాంటివి సాధారణ వ్యాధి లక్షణాలు .ఇలాంటి పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వైద్యుని సంప్రదించి వైద్యం చేయించుకోవాలి, సొంత వైద్యం మంచిది కాదు. పైన తెలిపిన విషయాలు గుర్తుంచుకొని చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే చాలా రకాల సాంక్రమిక వ్యాధులను నియంత్రించే వీలుంటుంది.

## తెలుసుకుందాం

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. అయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 | ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 | ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసియూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్ళు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం (డైరెక్టర్) | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్) | 9848549324 |
| డాక్టర్ ఎం. వీర ప్రసాద్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్) | 9494303535 |
| డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) | 9490166644 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్) | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్) | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్) | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం) | 9490166200 |

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి